

కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ

మహబూబ్ నగర్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 1న కార్మిక దినోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణతో పాటు, గుర్తింపు కార్డులను జారీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ తెలుపారు. మే డే వేడుకలపై శుక్రవారం తన చాంబర్లో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, సహాయ కమిషనర్ ఎం. యాదయ్య, కామన్ సర్వీస్ సెంటర్ డిస్టిక్ కో-ఆర్డినేటర్ సోహైల్ లతో ఆయన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 1 నుండి 3 వరకు మే దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలన్నారు. అంతేకాక రిజిస్ట్రేషన్ చేసుకున్న భవన నిర్మాణ కార్మికులందరికీ గుర్తింపు కార్డులను జారీ చేయాలని చెప్పారు.ఇదివరకే రిజిస్ట్రేషన్ చేసుకున్న భవన నిర్మాణ కార్మికులందరూ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో పాత డీఈఓ కార్యాలయం వద్ద ఉన్న సహాయ కార్మిక సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం దగ్గర నిర్వహించే ప్రత్యేక వైద్య శిబిరానికి హాజరు కావాలని ఆయన కోరారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం 29 ఏప్రిల్ 2023

సీపీఆర్‌తో ప్రాణాలకు రక్షణ

నవతెలంగాణ- జడ్చర్ల

రోడ్డుపై ఎవరైనా చాతి నొప్పితో ఇబ్బంది పడుతుంటే వారికి సరైన సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాలు కాపాడిన వారం అవుతామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకాంత్ అన్నారు. శుక్రవారం జడ్చర్ల మండలంలో అంగన్వాడి కార్యకర్తలకు సిపిఆర్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. సమయంలో స్పందించి సిపిఆర్ చేయడం వలన పదిలో ఐదు మందిని కాపాడవచ్చుని తెలిపారు. కావున సిపిఆర్ చేయు విధానాన్ని శుక్రవారం జడ్చర్ల గంగాపూర్ మిడ్జిల్ అంగన్వాడీ కార్యకర్తలకి ట్రైనింగు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకాంత్, డాక్టర్ మనుప్రియ, జడ్చర్ల సిడిపిఓ అంగన్వాడీ సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

40 ఏండ్లుగా ఎదురుచూపు

- పాలమూరుకు దూరంగా రైల్వే లైన్లు
- ఆర్టీసి బస్సులోనే పాలమూరు టూ ముంబాయి
- బీజేపీ నాయకులకు కానరాని రైల్వే లైన్లు
- రైల్వే లైను కోసం లాంగ్‌మార్చ్ చేయాలి
- 40 ఏండ్లుగా ప్రజలు ఎదురు చూస్తున్న వైనం
- కృష్ణా-వికారాబాద్, గద్వాల- మాచర్ల రైల్వే లైనుపై కేంద్రం ఊసే లేదు.
- బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్‌కు పాలమూరు వాసుల ప్రశ్నలు



కృష్ణా వికారాబాద్ రైల్వే లైను కోసం జిల్లా ప్రజలు 40 ఏండ్లుగా ఎదురు చూస్తున్నారు. నిజాం కాలం నుండి గద్వాల మాచర్ల రైల్వే లైను ప్రతిపాదనకే పరిమితం అయ్యింది. పాదయాత్రలు, లాంగ్‌మార్చ్‌లు చేసే బీజేపీ నాయకులకు ఉమ్మడి జిల్లాకు ఉపయోగపడే రైల్వే లైను కోసం ఎందుకు పట్టుపట్టడం లేదని పలు పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఒక సారి పాలమూరు దుస్థితిపై దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు. దేశాన్ని పాలించే బిజేపి నేతలు రాష్టానికి ఎటువంటి పథకాలు తేనూన్నారో చెప్పాలి.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సదూర ప్రాంతాలకు వెళ్లే వలసలు అధికంగా ఉంటాయి. ముంబాయి, ఢిల్లీతో పాటు అరబ్ దేశాలకు సైతం నిత్యం వేలాది మంది వలసలు పోతాంటారు. పొట్టచేత పట్టుకొని బతుకు దెరువు కోసం పోయే కూలీలకు రైల్వే ప్రయాణం సౌకర్యం వంతంగా ఉంటుంది. అయితే ఐదు జిల్లాల్లో గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఇతర ప్రాంతాలకు రైల్వే సౌకర్యం లేదు. అత్యధికంగా వలసలు ఉండే నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాలకు రైల్వే సౌకర్యం లేకపోవడం వల్ల కూలీలు అవస్థలు పడుతున్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేటల నుండి ప్రతి రోజు ముంబాయి బస్సు వెల్తుంది. రైల్వే సౌకర్యం కల్పిస్తే పేదలకు సౌకర్యంతో పాట ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రైల్వేలైనుపై దృష్టి పెట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. కేంద్రం తెలంగాణకు ఇచ్చే ప్యాకేజీల గురించి గాకుండా బండి సంజయ్ ప్రజల దృష్టి మరల్చే విదంగా విమర్శలు గుప్పిస్తున్నారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హెూదా తో పాటు కేంద్ర ప్రభుత్వ విదాసంస్థల ఏర్పాటుపై పెదవి విప్పడం లేదు. నాటి పాదయాత్రలోనూ... నేటి నిరుద్యోగ మార్చ్‌లోనూ.. కనీసం జిల్లాకు ఇచ్చే ప్రయోజనాలు చెప్పలేదు. 40 ఏండ్లుగా కృష్ణ, నారాయణపేట, వికారాబాద్ రైల్వే విషయం నాన్చుతూ వస్తున్నారు. అత్యంత వెనకబడిన నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు పరిగి, కొడంగల్, మక్తల్ నియోజక వర్గాలకు రైల్వే లైను తెచ్చే కృష్ణా వికారాబాద్ రైల్వే లైను ఏర్పాటు చేయాల్సి ఉంది. పలుమార్లు సర్వే చేసినా పలితం మాత్రం లేదు.గుంతకల్ -రాయిచూర్ కృష్ణా రైల్వే స్టేషన్ నుండి మాగనూర్, మక్తల్, ఉట్కూరు, నారాయణపేట, మద్దురు, కోస్గి, పరిగి మీదగ వికారబాద్‌కు రైల్వే లైను వేయాలని చాలా కాలంగా ఉంది. ఈ రైల్వే లైను రాయిచూరు నుండి వాడి వెళ్లి సికింద్రాబాద్ వెళ్లే అనేక రైళ్లను నారాయణపేట, పరిగి, వికారాబాద్ మీదగా సికింద్రాబాద్ వెళ్లేందుకు మార్గం సుగమం అవుతుంది. ఇలా చేస్తే నారాయణపేట జిల్లా కేంద్రంలో పాటు మక్తల్ పరిగి, నియోజకవర్గ కేంద్రాలకు రైల్వే లైను ఏర్పడుతుంది. ఈ రైల్వే లైనుతో రాయుచూరు నుండి వికారాబాద్ నుంచి సికింద్రాబాద్ వెళ్లేందుకు సమయం ఆదా కావడమేగాక దూరం తగ్గుతుంది.

కేంద్ర పథకాలు జిల్లాకు రప్పించాలి

బీజేపీ నాయకులు ఊక దంపుడు ఉపన్యాసాలు మానుకోవాలి. ఈ జిల్లాలో పర్యటిస్తూ... ఈ జిల్లా నాయకులను విమర్శించే వారు కేంద్రం ఏమిస్తోందో చెప్పడం లేదు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి, రైల్వే లైను విషయంలోనూ నోరు విప్పాలి.ఇక్కడి ప్రభుత్వంను విమర్శిస్తే.. ఎవ్వరికీ అబ్యంతరం లేదు. అయితే కేంద్రం ఏమి ఇస్తుందో రాష్ట్ర ప్రథినిధిగా బండి నోరు విప్పాల్సిన అవసరం ఉందని పలు పార్టీలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

వట్టి పాదయాత్రలే

కృష్ణా-వికారాబాద్, గద్వాల- మాచర్ల రైల్వే లైనుపై కేంద్రం ఊసే ఎత్తడం లేదు. పాదయాత్రలు చేసే సమయంలో ఇక్కడి సమస్యలను కేంద్రం దృష్టికి తెస్తానని ఒక హామీ అయినా.. ఇవ్వడం లేదు. పాదయాత్రలో తెలంగాణ ప్రాజెక్టుల గురించి అడిగారు. ...కేంద్రం నుండి ఏమి వస్తోందో చెప్పడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కొత్త జిల్లాలకు రైల్వే సౌకర్యం లేదు. రాయిచూరు నుండి గద్వాల, కోత్తకోట, వనపర్తి, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, దేవరకొండ, నాగార్జునసాగర్, మాదగా మాచర్ల వరకు రైల్వే లైను నిర్మించాలని పలు మార్లు సర్వే చేశారు. పదేళ్లుగా ఈ ప్రాజెక్టు మాటలకే పరిమితం అయ్యింది. 1990లో గద్వాల మాచర్ల రైల్వే లైనును ప్రతిపాదించారు. ఇప్పటివరకు గద్వాల మాచర్ల లైనును పట్టించుకోనే లేదు. ఈ రైల్వే లైను చేపడితే... గద్వాల వనపర్తి నాగర్‌కర్నూల్ నల్లగొండ ప్రాంతాలకు రవానా సౌకర్యం కల్గుతోంది.

తాహసీల్దార్ ఇంట్లో తనిఖీలు

నవతెలంగాణ - జడ్చర్ల



లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ నాగర్ కర్నూలు జిల్లా చారకొండ తాహసీల్దార్ నాగమణి నివాసం ఉంటున్న జడ్చర్ల పట్టణంలోని బాలాజీ నగర్ లో గల తన ఇంట్లో ఏసీబీ అధికారులు శుక్రవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు.చారకొండలో తాహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఆమె ఇటీవల ఓ కేసుకు సంబంధించి డబ్బులు డిమాండ్ చేయడంతో కొందరు ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు సమాచారం. శుక్రవారం దాడులకు సిద్ధం చేసిన ఎసీబీ అధికారులు ఆమెను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని విచారణ చేపట్టారు. కాగా తహసీల్దార్ భర్త మాల్యా నాయక్ జడ్చర్ల మండలంలోని వెలుగు కార్యాలయంలో ఐకెపి ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్నారు. ఏసీబీ దాడులతో జడ్చర్ల పట్టణం ఒకసారిగా ఉలిక్కిపడింది. రాత్రి వరకు తహసీల్దార్ ఇంట్లో అధికారులు విచారణ జరపడం. ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు పరిశీలించారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



మిడ్జిల్ : వరి ధాన్యం ప్రభుత్వమే రైతులకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లాపూర్, కొత్తూరు, మున్నా నూర్, చిల్వేర్, పిఎసిఎస్ ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులతో సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, రాధిక ప్రతాపరెడ్డి ,జంగయ్య, సర్పంచ్లతో కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల దగ్గరకు వొచ్చి మద్దతుధర కల్పించి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంవల్ల గ్రామాల్లోరైతులకు మేలుజరుగుతుందని తెలిపారు . దళారుల వ్యవస్థా లేకుండా ఉండేందుకు కెసిఆర్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తీసుకోవడం సంతోషకం"మన్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎస్ వైస్ చైర్మన్ అల్వాల్ రెడ్డి ,వ్యవసాయ అధికారి సిద్దార్ధ , బాధపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, మల్లాపూర్ కొత్తూరు గ్రామల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జనార్దన్ రెడ్డి ఉప సర్పంచ్ భూదేవి వెంకటయ్య బీఆర్ఎస్ నాయకులు,పట్నం బంగారు,జగన్ గౌడ్,సుధాకర్ రెడ్డి, వెంకటయ్య,చెన్నయ్య, గంగాధర్,రాఘవేందర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

వ్యవసాయ బావులకు విద్యుత్ కలెక్షన్ల కొరత వద్దు

నవతెలంగాణ - మహబూబ్ నగర్



రైతులకు వ్యవసాయ బోరు బావుల విద్యుత్తు కనెక్షన్ల కోసం స్తంభాలు లైన్ వైర్లు కొరత లేకుండా చూడాలని జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అన్నారు .శుక్రవారం తన చాంబర్లో నిర్వహించిన ఏడవ స్థాయి సంఘం సమావేశంలో గండేడ్ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నవాబుపేట జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి తో కలిసి విద్యుత్తు శాఖ.పంచాయతీ రాజ్.మిషన్ భగీరథఆర్‌అండ్ బిలిఫ్ట్ ఇరిగేషన్ శాఖల ను సమీక్షించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ బోరు బావుల విద్యుత్తు కనెక్షన్ల కోసం స్తంభాలు లైన్ వైర్లు కొడత లేకుండా చూడాలన్నారు. (గండేడ్ మండలం గోవిందపల్లి తాండ లో చాలా ముఖ్యమైన పురాతన దేవాలయం ఉన్నదని విద్యుత్తు లైన్ వేయాలని చెప్పారు. వేసవి దృష్ట్యా ఎక్కడ తాగునీరు ఇబ్బంది ఏర్పడకుండా చూడాలన్నారు. గండేడు మహమ్మదాబాద్ మిడ్జిల్ లో కొంత నీటి సమస్య ఉన్నదని తొందరగా పరిష్కరించాలన్నారు. రాజాపూర్, తిరుమలాపూర్ భూత్పూర్.తులమడుగు బ్యాలెన్స్ ఉన్న ఆర్ అండ్ బి రోడ్లను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. పాలమూరు- రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు గత నెలలో ప్రారంభమైన వాటి పురోగతి అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి డిప్యూటీ సీఈవో మొగులప్ప సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మంగమ్మ మృతి



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కోయిలకొండ మండలం మల్కాపూర్ గ్రామంలో క్యాన్సర్ తో మృతి చెందిన మంగమ్మ సంతాప సభను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ,సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ మంగమ్మ బ్రతికినన్ని రోజులు సుతారి తిరుమలయ్యకు చేదోడు వాదోడుగా సమాజ మార్పు కొరకు ఆయన చేస్తున్న కృషిలో ఆమె సహకరించారని గుర్తుచేశారు. ఆమెకు సంవత్సరం క్రితం క్యాన్సర్ అటాక్ అయి దానితో పోరాడి గురువారం రాత్రి మరణించడం బాధాకరన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి, సహకారం సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు వి పద్మ, టిపిఎస్కే జిల్లా కన్వీనర్ వి కురుమూర్తి ,స్థానిక సర్పంచ్ పి నారాయణ యాదవ్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వరద గాలిఅన్న, రాజు, గోనెల రాములు, రవికుమార్ హనుమంతు, పాండు తదితరులున్నారు.

30న నిరుద్యోగ నిరసన సభ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఈనెల 30వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిరుద్యోగ నిరసన సభ నిర్వహిస్తున్నామని ,నీళ్ల నిధులు నియామకాల కోసం పోరాడి సాధించుకున్న సకల జనుల లక్ష్యాలు నెరవేర్చడంలో కేసీఆర్ ప్రభుత్వం గోరంగా విఫలం అయ్యిందని మాజీ ఎమ్మెల్యే పార్టీ సీనియర్ నాయకులు మల్లు రవి ఆరోపించారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే త కలిసి విలేకరులతో మాట్లాడినారు. తెలంగాణ పోరాటం ఎన్నో చరిత్రలు ఎన్నో గుణపాఠాలు ఎన్నో అవమానాలు ఎన్నో లక్ష్యాలు కోసం సుదీర్ఘకాలం పాటు సాగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అఖిలభారత అధ్యక్షురాలు సోనియా గాంధీ ఇక్కడి ప్రాంత ప్రజల హక్కులు లక్ష్యాలు నెరవేర్చాలన్నారు. ఒకే ఒక ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర గద్దపై పీఠమెక్కిన కేసీఆర్ ప్రభుత్వం గడచిన 8 ఏళ్లలో ఏ ఒక్క లక్ష్యాన్ని నెరవేర్చలేదని ఆరోపించారు. నేటికీ కృష్ణ గోదావరి నీళ్లు ఆంధ్రావాలకి పోతున్నాయని తెలంగాణ భూములు బీడుగా మారుతున్నాయని ఆరోపించారు. గత నాలుగు నెలలుగా తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీఎస్ లో పేపర్ల లీక్ పై ఇంత ఆందోళనలు జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించక పోవడం ఈ ప్రాంత యువకులను విద్యార్థులను మోసం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు.ఈనెల 30వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిరుద్యోగ నిరసన సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యఅతిథిగా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాజరవుతారని వారు తెలిపారు. మెట్టుగడ్డ నుండి గడియారం చౌరస్తా వరకు నిరసన ర్యాలీ ఉంటుందని అక్కడే మీటింగ్ జరుగుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు జై మధుసూదన్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ వనపర్తి జిల్లా అధ్యక్షులు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ మాజీ జిల్లా అధ్యక్షులు కొత్వాల్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గుండెపై గువ్వల బొమ్మ

- అభిమానాన్ని చాటుకున్న వీరాభిమాని

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



తన గుండెపై (ఛాతిపై) అభిమాన నాయకుడి ఫోటోను పచ్చ బొట్టుగా వేయించుకుని అబిమానాన్ని చాటుకున్నాడు ఓ కార్యకర్త. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణం, 7వ వార్డు మహేంద్రనగర్ కాలనీకి చెందిన బుద్దుల పర్వతాలు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజుకు వీరాభిమాని. అయితే తాజాగా గువ్వల బాలరాజు ఫోటోను తన గుండెపై టాటో వేసుకొని అభిమానాన్ని చాటుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జిబిఆర్‌ట్రస్ట్ చైర్మన్ పర్సన్ గువ్వల అమల పర్వతాలు అభిమానానికి చలించిపోయి ఒక సమావేశంలో పర్వతాలును అందరిముందు సన్మానించారు. ఇది చూసిన గులాబీ శ్రేణులు కార్యకర్త బుద్దుల పర్వతాలు అభిమానానికి ఫిదా అవుతున్నారు.

నేడు చలో లేబర్ కమిషన్

నవతెలంగాణ- మహబూబ్ నగర్

భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శనివారం చలో లేబర్ కమిషనర్ హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆల్ హమాలీస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రకాంత్ తెలిపారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ప్రచార పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు అమాలి కార్మికులకు లేబర్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని 55 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కార్మికులందరూ భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ రంగ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

నవతెలంగాణ -మహబూబ్ నగర్

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించండి కార్మికుల లోకానికి సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి శుక్రవారం జరిగిన కార్మిక జనరల్ బాడీలో పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను విస్తృతంగా కార్మిక వాడలు, బస్తీలు ,గ్రామాలు ఫ్యాక్టరీలు, మండల ,పట్టణ కేంద్రాల్లో వారం రోజులపాటు మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఉపన్యాస పోటీలు వకృత్వ పోటీలు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, శ్రామిక మహిళలను కూడా సమీకరించాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

వీవోఏలు భిక్షాటన

నవతెలంగాణ- మిడ్జిల్

గత ఆరు నెలల నుండి వీఏవోల జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వీఐవోలకు ఉద్యోగ భద్రత కల్పించాలని వివో ఎల సంఘం మండల అధ్యక్షురాలు సరిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివో ఎల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో వీఎవోలు గీత, సఫియా బేగం, శివ లీల, వాణి, అంజమ్మ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 12 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వివో లు శుక్రవారం జడ్చర్ల పట్టణంలో భిక్షాటన చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య ,వాసియా బేగం రమాదేవి రమేష్ సరస్వతి భాగ్యలక్ష్మి ఫాతిమా యాదమ్మ కల్పన రాధిక భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయంకృషితో అత్యున్నత స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ - మహమ్మదాబాద్

బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని మహమ్మదాబాద్ ఎస్సై సైదయ్య అన్నారు. మహబూబ్నగర్ ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో ఎస్ఐ సైదయ్యసర్పంచ్ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో సురక్ష పోలీస్ కళాబృందం సామాజిక అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఎవరైనా అలా చేయాలని ప్రయత్నించినచో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098 కు ఫోన్ చేయాలని, అలాగే సైబర్ నేరగాళ్ల వలలో పడకూడదని, అనుకోని విధంగా మాయమాటలతో అకౌంట్లో నుండి ఎవరైనా డబ్బులు పోగొట్టుకొన్న యెడల సైబర్ హెల్ప్ లైన్ నంబర్-1930 కి 24 గంటల లోపు కాల్ చేయాలని సూచించారు.కార్యక్రమంలో మహమ్మదాబాద్ పోలీసు స్టేషన్ నుండి ఎస్.ఐ-సైదయ్యతో పాటు పోలీసు సిబ్బంది, గాధిర్యాల్ గ్రామ సర్పంచ్ వెంకట్ రాంరెడ్డి, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

సంపద పెంచే వనాల వివరాలు పంపించండి

- జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



సంపద వనాలు పెంచేందుకు అందుబాటులో ఉన్న నీటిపారుదల శాఖ భూముల వివరాలను 3 రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ ఆదేశించారు. శుక్రవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో అటవీ, నీటిపారుదల,గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో హరితహారం కింద సంపధవనాలు పెంచే అంశంపై సమీక్ష నిర్వహించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థలాలు, సంస్థలు అన్ని రకాల భూములలో మొక్కలు నాటడం జరుగుతున్నదని, అయితే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖకు సంబంధించిన ప్రాజక్టులు, కాలువలు, రిజర్వాయర్లు తదితర ప్రదేశాలలో సంపదవనాలు పెంచేందుకు గాను అందుబాటులో ఉన్న భూముల వివరాలను తక్షణం సమర్పించాల్సిందిగా ఆయన ఆదేశించారు. ఇందుకుగాను ప్రతి డివిజన్ లో సబ్ డివిజన్ వారిగా ఎన్ని ఎకరాల భూములను ప్రాజక్టుల కోసం సేకరించారు ? సంపదవనాలు పెంచేందుకు ఎన్ని కరాల భూములు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి ? అనే అంశాలను క్షుణ్ణంగా మరోసారి తనిఖీ చేసి వివరాలు సమర్పించాల్సిందిగా ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువుల గట్లపై మొక్కలు నాటేందుకు, అదేవిధంగా కాలువల గట్లపై నాటేందుకు ఉన్న అవకాశాలపై పూర్తి వివరాలను ఇవ్వాలన్నారు.గుర్తించిన భూములన్నింటిని మొక్కలు నాటడంలో సరైన విధంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో ఈత వనాలు నాటినచోట చనిపోయిన మొక్కల స్థానంలో మళ్ళీ కొత్తగా నాటేందుకు ఉన్న అవకాశాలను కూడా పరిశీలించాలని ,వీటన్నింటిపై రానున్న మూడు రోజుల్లో పూర్తి వివరాలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఎక్కడైనా సంపద వనాలు పెంచేందుకు అవకాశం ఉండి వివరాలు సమర్పించని అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా చెరువుగట్లు, కాల్వ గట్ల తోపాటు, ఇతర సంస్థలలో వెదురు మొక్కలు పెంచేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా వెదురు మొక్కలలో అనేక రకాల వెదురు మొక్కలు వచ్చాయని, ఇవి రైతులకు ఉపయుక్తంగా ఉండడమే కాకుండా, మంచి లాభాలు కూడా వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామరావు, ఇరిగేషన్ సి ఈ బీవీ రమణారెడ్డి, ఎస్ఈ చక్రధరం,డి.ఎఫ్.ఓ సత్యనారాయణ, డిఆర్‌డిఓ యాదయ్య,ఈ ఈ శ్రీధర్, ఇరిగేషన్ శాఖ సహాయ ఇంజనీర్లు, అటవీశాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ గ్రామ పంచాయతీల స్వపరీక్షా వివరాలను సేకరించండి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ గ్రామ పంచాయతీల స్వపరిక్ష వివరాలను ఈనెల చివరి కళ్ళ సేకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ ఆదేశించారు. ఈ విషయమై శుక్రవారం అయన పిఆర్ఆర్‌డి కమిషనర్ హనుమంత రావ్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పురస్కారాలలో భాగంగా గ్రామపంచాయతీలలో వివిధ అంశాలలో స్వపరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. గ్రామ పంచాయతీ స్థాయిలోఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత మండల స్థాయిలో ,జిల్లా స్థాయి ,రాష్ట్రస్థాయి ,జాతీయ స్థాయిలలో ఇదే రకమైన స్వపరిక్ష నిర్వహించి జాతీయ స్థాయి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల కోసం పంపించడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ ల వారిగా ఇదివరకే సెల్ఫ్ అస్సెస్ మెంట్ నిర్వహించడం జరిగింది. మే 1 నుండి మండల స్థాయిలో ఇదే అంశాలపై మరోసారి ఎంపిఓ అధ్యక్షతన ఒక బృందాన్ని నియమించడం జరుగుతుందని,జనాభా ఆధారంగా 2000 జనాభా ఉన్న గ్రామ పంచాయతీలు,2000-5000 మధ్య ఉన్న గ్రామ పంచాయతీలు,5000 పైన జనాభా ఉన్న గ్రామపంచాయతీలుగా 3 కెటగిరీలలో వీరు మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ కింద సెల్ఫ్ అసెస్మెంట్లను పరిశీలించి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డుల కోసం సిఫారసు చేస్తారని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డులలో భాగంగా ఈనెల 30లోగా బేస్ లైన్ సర్వే కు సంబంధించిన వివరాలు అన్నింటిని మరోసారి సరిచూసుకొని సిద్ధంగా ఉండాలని, గ్రామపంచాయతీ స్థాయిలో డేటాలో పొరపాట్లను సరి చేసుకున్న తర్వాత మండల స్థాయి వెరిఫికేషన్ ప్రారంభమవుతుందని సెక్రెటరీ తెకిపారు. జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్, రెవెన్యూ అదరపు కలెక్టర్ కె.సీతారామరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ యాదయ్య తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ కు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు. శుక్రవారం కోయిల కొండ మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో జూనియర్ పంచాయతీ సెక్రటరీల సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి సందర్శించి మద్దతుగా తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మణికొండ రాజు, కోయిలకొండ మండల భవన నిర్మాణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు భీమయ్య, వీరేశులు పాల్గొన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సంతోష్ శైలజ వెంకటేష్, నరేష్ ,నందకిషోర్, సునిత పాల్గొన్నారు

జడ్చర్ల : జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శుల ను పర్మినెంట్ చేయాలని జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయం ముందు శుక్రవారం నుంచి పంచాయతీ కార్యదర్శి సమయం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నాలుగు సంవత్సరాలు గడువు పూర్తి అయినప్పటికీ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులేషన్ సంబంధించిన ఎటువంటి ఉత్తర్వులు విడుదల చేయకపోవడం విచారకరం అని అన్నారు. జీవో నెంబర్ 317 వల్ల నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేయాలి పరస్పర బదిలీలు మరియు స్పౌస్ బదిలీలకు అవకాశం కల్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం, శివప్రసాద్,రాఘవేందర్, శివ వేణుగోపాల్ కార్యదర్శి పాల్గొన్నారు.

గండీడ్/మహమ్మదాబాద్ : మండల కేంద్రంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉమ్మడి మండల పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో కార్యదర్శులు రాఘవేందర్‌రెడ్డి, రమేష్, ఖలీమ్, సుభద్ర,ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే క్రమబద్ధీకరించాలని పంచాయతీల కార్యదర్శి సంఘం మండల అధ్యక్షులు ఇమాన్ ప్రభుత్వాన్ని కోరారు. పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మండల కేంద్రం లో ఎంపీడీవో కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మె చేపట్టారు. అంతకుముందుకు ఎంపీపీ సుదర్శన్ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి టిఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రతాపరెడ్డికి పంచాయతీ కార్యదర్శులలు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్ ,పంచాయతీ కార్యదర్శులు మధు కుమార్, వెంకటేష్ , బారి, సుదర్శన్ ,నరేష్, లాలు, ప్రీతి ,జ్యోతి ,భాగ్యలక్ష్మి ,శైలజ ,శ్రీవాణి పాల్గొన్నారు





బాలానగర్ : బాలానగర్ మండలంలో 37 గ్రామపం చాయతీలు ఉన్నాయని 37 గ్రామపం చాయతీలకు 37 గ్రామ కార్యదర్శి ఉన్నారని మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు తెలిపారు. పంచాయతీ గ్రామ కార్యదర్శి తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదని శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయం ముందు గ్రామ కార్యదర్శులు ధర్నా నిర్వహించారు.



వరి కొనుగోలు కేంద్రం పరిశీలన

నవతెలంగాణ- వీపనగండ్ల.

మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం మండల తహసీల్దార్ పాండు నాయక్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతు రైతులతో మాట్లాడి వర్షం వచ్చే అవకాశం ఉందని రైతులందరూ ధాన్యం మీద కవర్లు కప్పుకొని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

నేడు వీపనగండ్లకు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ వీపనగండ్ల.

మండల కేంద్రంలో శనివారం రోజు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కి, తూముకుంట వాగు బ్రిడ్జికి, జాలు బావి రోడ్డు పనులకు, సంగినేనిపల్లిలో రోడ్డు, డ్రైనేజీ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయుటకు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరవుతున్నట్లు ఎంపీపీ కమలేశ్వరరావు, జెడ్పిటిసి మాధురి కిరణ్ గౌడ్, తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, గ్రామ అధ్యక్షుడు వేణు మాధవ్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామా ప్రజా ప్రతినిధు లు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లక్ష్యంగా గ్రామాలను తీర్చి దిద్దాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ- వనపర్తి

స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లక్ష్యంగా గ్రామాలను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఐడిఓసి లో స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న జనాభా ఆధారంగా గ్రామపంచాయతీలో స్వచ్ఛభారత్ సర్వేక్షన్ కార్యక్రమాలు నిర్వహించి నాణ్యమైన నివేదిక రూపొందించాలని ఆదేశించారు. మే 1 నుండి జూన్ 15 వరకు ప్రతి గ్రామపంచాయతీలో ఎంపీడీవో ప్రత్యేక అధికారుల బృందం పర్యటించనున్నట్లు వివరించారు. నాణ్యమైన గ్రామపంచాయతీలను కనిష్ట స్థాయిలో వ్యర్థ పదార్థాలు ఉండేటట్లు, కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమంలో ముందు వరుసలో ఉన్న గ్రామాలు డాక్యుమెంటరీ రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ గ్రామ కార్యదర్శి వార్డు సభ్యులు అందరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. గ్రామ పంచాయతీలో వ్యర్థ పదార్థాలను నిలువ ఉంచకుండా పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందు ఉంచాలన్నారు. స్వచ్ఛభారత్ సర్వేక్షన్ 2023 కార్యక్రమంలో భాగంగా ఉత్తమ గ్రామ పంచాయతీలకు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అవార్డులకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలు నీటి కాలుష్య నియంత్రణకై వాయు కాలుష్య నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రవణ్ కుమార్ డి ఆర్ డి ఓ నరసింహులు డిపిఓ సురేష్ అడిషనల్ డి.ఆర్.డి. ఓ.కృష్ణయ్య ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



చెట్లను ప్రతి ఒక్కరు బతికించాలి

నవ తెలంగాణ- వనపర్తి

భూమిపై ప్రతి ఒక్కరూ చెట్లను బతికించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం రేవల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉదయం సందర్శించారు. గ్రామంలో అవేన్యూ ప్లాంటేషన్లో వాటరింగ్ డే సందర్భంగా చెట్లుకు నీళ్ల పట్టారు. తదనంతరం రోడ్డు పై వేసిన శ్రీవర్ధన్ రెడ్డి మొక్కజొన్న చేను గురించి రవిందర్ రెడ్డి, మద్దం రాములు దగ్గర లాభ నష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. వరి కోనుగోలు సెంటర్ సందర్శించి రైతు విజ్ఞప్తి మేరకు రైస్ మిల్లు మార్చి తగు సూచనలు చేసి బండరావిపాకుల, కోంకలపల్లి గ్రామాలకు తరలి వెళ్లారు.



ఘనంగా ఎర్లీ చైల్డ్ విద్య దినోత్సవం..,

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాల నందు శుక్రవారం మండల పరిధిలోని తిప్పడం పల్లి సెక్టార్ కు సంబంధించిన అంగన్వాడీ టీచర్లు ,పిల్లలు ఏర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్ డే ను నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులకు బోధించే విధాన పద్ధతులను ,బోధనా పద్ధతులను ప్రదర్శనగా ప్రదర్శించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీలత , సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు ,చిన్నారులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి.



ఆత్మకూరు : ఉపాధి కార్మికులకు పెండింగ్ బకా యిలు చెల్లించాలని తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ అన్నారు. అమరచింత మండల పరిధిలోని కొంకనవాని పల్లెలోశుక్రవారం ఉపాధి కూలీల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలో ఆయన మాట్లాడుతూ ..పని ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని ,ఎండల దృశ్య ప్రతి కూలికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కూలీలకు గత రెండు నెలలుగా పనులు చేస్తున్నప్పటికీ వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వేతనాలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి కూలీల సంఘం మండల నాయకులు మహేష్, కూలీలు గొల్ల గోవర్ధన్ ,అంకె శివన్న ,వెంకటేష్, సుజాత, పద్మమ్మ ,జానకమ్మ మంజుల, రాజన్న ,సాయిలు పాల్గొన్నారు.

నాటు సారా, నల్లబెల్లం పట్టివేత



కొత్తకోట : అక్రమంగా నాటు సారా కాస్తున్న వారిపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసిన సంఘటన ఈదులబావి తండాలో జరిగింది. ఎక్సైజ్ సిఐ ఓంకార్ తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ మహబూబ్ నగర్, వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశానుసారం శుక్రవారం ఉదయం కొత్తకోట మండలం ఈదులబాయి తాండ లో అక్రమంగా నాటు సారాయి, నల్ల బెల్లం అమ్ముచున్నట్లు సమాచారం మెరకు తాండ లో కొత్తకోట ఎక్సైజ్, ఎస్టీఎఫ్ హైదరాబాద్ టీమ్ దాడి చేసి (3)లీటర్ల నాటు సారాయి, (3930)కిలో లా నల్ల బెల్లం పొడి, (50) కిలోల పట్టిక, వాహనాన్ని పట్టుకున్నారు. అలాగే అంగోతు మణి, గుంత చిన్ననాగిశెట్టి, మద పర్వతరాజు లపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ బి.ఓంకార్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై జి.సుధాకరరెడ్డి, కాని స్టేబుళ్ళ చంద్రశేఖర్ ,శివకుమార్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

తడి చెత్త పొడి చెత్త బుట్టిలు పంపిణీ

నవ తెలంగాణ - కొత్తకోట



కొత్తకోట మున్సిపాలిటీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులకు ప్రతి షాపులో చెత్త వేసుకోవడానికి మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ చెత్త బుట్టలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షాపులలో చెత్తని వేసుకోవడానికి చెత్త బుట్టలను వాడుకో వాలని కోరారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఎం రామస్వామి, గౌరవ అధ్యక్షులు ఏ మాసన్న ప్రధాన కార్యదర్శి జి చంద్రశేఖర్ లు నాయి బ్రాహ్మణులకు దినవారాలకు గుండ్లు చేసే కార్యక్రమానికి షెడ్డు నిర్మిస్తున్న ందుకు మున్సిపల్ చైర్ పర్సన్ సుకేసిని విశ్వేశ్వర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇదిలా ఉండగా షెడ్డు నిర్మాణం కోసం కేటాయించిన డబ్బులు నాలుగు లక్షలకు అదనంగా ఇంకా రెండు లక్షల రూపాయలు కేటాయి ంచడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ సుకేషిని విశ్వేశ్వర్ తెలిపారు.

'అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా విప్పాలి'

నవతెలంగాణ - కొత్తకోట

ఎమ్మెల్యేలు అవినీతి చిట్టా నా దగ్గర ఉందని అవినీతికి పాల్పడుతున్నారని ఒప్పుకున్న కేసీఆర్ వెంటనే తన దగ్గర ఉన్న ఆ వసూళ్ల అవినీతి ఎమ్మెల్యేల చిట్టా విడుదల చేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్వయాన ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన సొంత పార్టీ ఎమ్మెల్యేల పైన బహిరంగంగా మీరు వసూళ్లకు పాల్పడ్డారు నా దగ్గర చిట్టా ఉంది అని అనంతవరకూ పరిస్థితి వచ్చిందంటే టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత అవినీతి మాయమైందో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మూడోసారి గనుక మళ్లీ గెలిపిస్తే లక్షల కోట్లు తెలంగాణ సంపద కనుమరుగు కావడం ఖాయమని అన్నారు. అవినీతి ఎమ్మెల్యేలపై కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిది

నవతెలంగాణ - వీపనగండ్ల

సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని కల్వరాళ్ల సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి, సర్దార్ అన్నారు .మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన పాష మౌని , గోపామ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. బాధిత కుటుంబానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయ నిధి 48 వేల రూపాయలు చెక్కును గ్రామంలో వారు పంపిణీ చేశారు. మళ్లీ అధికారంలోకి రాబోయేది బి ఆర్ ఎస్ పార్టీ అని మళ్లీ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ గ్రామ నాయకులు ఎం , రవీందర్ రెడ్డి, గ్రామ రజక సంఘం అధ్యక్షులు ఎల్లయ్య పాల్గొన్నారు.

సర్పంచులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

నవతెలంగాణ -వీపనగండ్ల

మండలంలోని ఆయా గ్రామాలలో అభివృద్ధి పనుల పేరుతో చేపట్టిన పనులకు ఏడాది దాటిన బిల్లులు రావడం లేదని సర్పంచ్లు రఘునాథ్ రెడ్డి నరసింహారెడ్డి మౌలాలి అంజయ్య నాయక్ పద్మ జయసుధ ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టారు.

సరైన సమాధానం ఇవ్వలేదు : కాంగ్రెస్

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన మున్సిపాలిటీలోని వివిధ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కి ఇచ్చిన వినతి పత్రం అందజేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ.. ఆత్మకూరు మున్సిపాలిటీ లోని వివిధ సమస్యలపై కమిషనర్ గారు ఇచ్చిన సమాధానాలు వివిధ అంశాలను చూస్తే అభివృద్ధి పనుల గురించి జరుగుతున్న వివరాలు తెలుపమని కోరగా ఐదు కోట్ల నిధులు టి యు ఎఫ్ ఐ డి సి ద్వారా వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారని తెలిపారు. అదేవిధంగా రోడ్డు విస్తరణ స్వచ్ఛందంగా ఎవరికి వారు తొలగించుకున్నారని తెలిపారని అన్నారు.అయితే వీటిలో ఎక్కడా ఎంత ఖర్చు చేసేది అనేది వివరణ లేదని అలాగే రోడ్డులో కొన్ని ప్రాంతాల్లో 20 ఫీట్లు కొన్ని ప్రాంతాల్లో 33 ఫీట్లు తీసినట్లు కొందరికి ఒక మాదిరి కొందరికి ఒక మాదిరి ఇదేక్కడి న్యాయం అని వారు ప్రశ్నించారు. అదేవిధంగా రోడ్డు విస్తరణకు సంబంధించి కొందరుహైకోర్టు లో కేసులు వేసినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ,జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ ,మండల అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి బాలకిస్తాన్న,బీసీ సెల్ నాయకులు గాండ్ల రఘు, మైనార్టీ నాయకులు మెబైల్ కాజా, ఇబ్రహీం, ఖుర్షద్, రవీందర్, బాలగౌడ్ ,మన్యం, మధు ,రాజన్న, వెంకటన్న, తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ- వనపర్తి

మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ శ్రామికులకు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గం సభ్యులు జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మే డే ఉత్సవాలను జయప్రదం చేయాలని వనపర్తి జిల్లా ప్రజానీకానికి, పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపు నిచ్చారు. కొన్ని పురాణగాథలు కొన్ని రోజులను పండుగలుగా మార్చాయని, కొన్ని జాతీయ సంఘటనలు ఆ సమాజానికి పర్వదినాలు అవుతాయన్నారు. కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మార్చారన్నారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారన్నారు. రాబోయే కాలంలో కార్మికుల సంక్షేమం కోసం, కార్మిక చట్టాల రక్షణ కోసం దేశంలో నిరుద్యోగం కోసం ఉద్యమాలు పోరాటాలు చేయనున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, కార్యదర్శివర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, మేకల ఆంజనేయులు, డి బాల్ రెడ్డి, జిఎస్ గోపి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పిలుపునిచ్చారు. కొల్లాపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆఫీసులో మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పర్వతాలు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలని 2023 మే 1న మే డే ఉత్సవాలను ఘనంగా గ్రామ గ్రామాన నిర్వహించాలన్నారు. నేడు మోడీ పాలనలో గత తొమ్మిది సంవత్సరాల పాలనలో స్వదేశీ విదేశీ పారిశ్రామికవేతల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తెచ్చారు ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటల పని దినానికి పొడిగించేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. మోడీ ఈ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) శ్రేణులు సిద్ధం కావాలని కోరారు. మేడ ఉత్సాహాలను పల్లె పల్లెను ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి శివవర్మ, నాయకులు రామకృష్ణ, కార్తీక్, బంకల సతీష్, శంకర్, కాసిం, రాజు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

మండల సమావేశం బహిష్కరణ

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఎంపీపీ కమలేశ్వరరావు అధ్యక్షతన నిర్వహిస్తున్న సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు మౌలాలి రఘునాథ్ రెడ్డి నరసింహారెడ్డి అంజయ్య నాయక్ రామేశ్వరరావు పద్మ జయసుధ పలువురు తెలిపారు. సర్పంచులు గ్రామంలో తాము చేసిన పనులకు బిల్లులు రావడం లేదని నిరసన వ్యక్తం చేస్తూ మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారని సభలో వెల్లడించారు. సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, ఎంపీపీ కమలేశ్వరరావు మండల సమావేశాన్ని బహిష్కరించడం వల్ల ఉపయోగం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో సమస్యలు ఉన్నాయని పేర్కొంటూ సర్ది చెప్పడానికి ప్రయత్నించగా సర్పంచులు వినలేదన్నారు. దీంతో సర్పంచులు అందరూ బయటికి వెళ్లిపోయారు. దీంతో ఎంపీపీ కమలేశ్వరరావు సర్పంచులు సమస్యలు పరిష్కరణ కోసం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని సమావేశం కోరం లేకుండా ఉండడంతో సమావేశాన్ని వాయిదా వేస్తూ తిరిగి మళ్లీ తేదీ ప్రకటించి సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల రైతు బంధు అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్ తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, ఎంపీడీవో కథలప్ప భాస్కర్ రెడ్డి, కవిత మండల హార్టికల్చర్ అధికారి కృష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్ గౌడ్ పంచాయతీ రాజ్ శాఖ రెడ్డి ఏపీవో శేఖర్ గౌడ్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఎస్‌హెచ్‌జిలకు విఎల్ఆర్ అభయాస్తం డబ్బులు చెల్లించాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవతెలంగాణ - వనపర్తి

ఎస్ హెచ్‌జిలకు విఎల్ఆర్ అభయాస్తం డబ్బులు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఐకెపి వీవోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వనపర్తి మహిళా సమాఖ్య ఆఫీసు దగ్గర వనపర్తి మండలం ఐకెపి వివోఏ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి 12వ రోజుకు చేరుకుంది. వారి సమ్మెకు సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మద్దతు తెలిపి మాట్లాడారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐకెపి వివో ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఐకెపి వివోలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. గ్రామ సంఘం గ్రేడింగ్తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు వివోఏలకు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ఏడు నెలలుగా వేతనాలు బకాయి ఉన్నాయని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జాబ్ చార్టులతో సంబంధం లేని ఆన్లైన్లో పనులతో సహా ఇతర పనులు చేయించ రాదన్నారు. వివోఏలు పైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్.హెచ్. జీలకు విఎల్ఆర్ అభయాస్తం డబ్బులు చెల్లించాలన్నారు. ఎస్ హెచ్ జి, లైవ్ మీటింగ్ రద్దు చేయాలన్నారు. సి.సి లు గా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధన కోసం నిరవధిక సమ్మె కొనసాగుతున్నదన్నారు. కాబట్టి సమ్మె విజయంతానికి వివోఏలందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.కె.పి వి.ఓ.ఏ ఉద్యోగుల సంఘము మండల కమిటీ కార్యదర్శి కవిత, మండలం నాయకులు అమృత రాజు, శివలీల, రాధ, సాలమ్మ, దేవమ్మా, శివ, అల్లెన్న కర్నాకర్, భరత్ పాల్గొన్నారు.



కొత్తకోట : వీఓఏ ల నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 12 రోజులకు చేరుకుంది. అయినా కూడా ప్రభుత్వం ఇప్పటి వరకు విఓఏ లను సమ్మెను పట్టించుకోకపోవడంతో వివోఏ లు ఉరితాళ్లతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వివోఏ ల సంఘం అధ్యక్షుడు నర్సింహ మాట్లాడుతూ వివోఏ లను ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏ ల సంఘం సభ్యులు జ్యోతి, పల్లవి, పుష్పవతి, అనిత, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం పక్కన ఐకెపి కార్యాలయం ముందర వివోఏలు గత 11 రోజులు చేస్తున్న సమ్మె శుక్రవారం 12 రోజుకు చేరింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కె ప్రశాంత్ కుమార్ రెడ్డి ,మొగిలి గంగాధర్ గౌడ్ ,కాజన్న, వెంకటన్న ,కాజా, రఘు,మరియు వి ఐ వో లు రమేష్ ,రవి, బాలస్వామి, పద్మ, రాజేశ్వరి ,పల్లవి ,శ్వేతా మాధురి ,తదితరులు పాల్గొన్నారు.

కవిత వాణి పుస్తకావిష్కరణ

నవతెలంగాణ- ఆత్మకూరు.



ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి.రామన్ పాఠశాల అడ్వైజర్ రచయిత డాక్టర్ రాములు రచించిన కవితా వాని పుస్తకావిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు తెలుగు తిరుమలేష్ ,ప్రముఖ వక్త ఆసియా రియాజ్ ,మరియు రచయితలు రామకృష్ణ హజరైయ్యారు. ఈ సందర్భంగా తెలుగు తిరుమలేష్ మాట్లాడుతూ.. రాములు విశ్రాంతి సమయంలో కూడా అలు పేరుగని సాహితీమూర్తులని వారు సాహిత్యం, సామరస్యం వెల్లులిస్తుందని పేర్కొన్నారు. వీరి రచనలు అందరికీ, ఆదర్శంగా , నిలిచాయని తెలిపారు. నేడు వచన కవిత రూపంలో జీవిత అనుభవాలను కవిత వాణి అని సంపుటి ద్వారా రచించారని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్ ,నవనీత ,సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ఏర్పాటుకు వినతి

నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్యాం కుమార్ ఆధ్వర్యంలో అమరచింత తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఇతః సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో మస్తీపురం ,నాగర్ కడ్మూర్, అమరచింత ,నుండి ప్రతి సంవత్సరం 500 మంది విద్యార్థులు పదో తరగతి ముగించుకుని ఇంటర్ విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్తున్నారని తెలిపారు. కావున ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు , అధికారులు జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, హనుమంతు నాయక్, రాజశేఖర్ ,మహేష్ ,తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడిల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ ఉండవెల్లి

అంగన్వాడి వర్కర్లకు ఆయాలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఐదు సంవత్సరాలకు పూర్తయిన వారికి గ్రావిటీ చెల్లించాలని తీర్పు ఇవ్వడం జరిగిందని అమాల్ చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారి విమర్శించారు. శుక్రవారం మనపాడు మండల కేంద్రంలోని శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని సిడిపిఓ సుజాత గారికి సమస్యలపై వినతి పత్రాన అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కోర్టు తీర్పు అమలు చేయడం లేదని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 1972 చట్టం ప్రకారం ఇవ్వాలని గౌరవితం పేరుతో అంగన్వాడీ ఉద్యోగుల పొందుతున్న పారితోషకాన్ని వేతనంగా పరిగణించాలని తక్షణమే ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు చట్టాల్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈమెలమ్మ అరుణ్ జ్యోతి సలోమి సీతమ్మ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

నవతెలంగాణ - పెద్దమందడి



అకాల వర్షానికి తడిసిన ముద్దైన వరి ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన పడవద్దని మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గట్ల ఖానాపురంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిసి ముద్దయిన వరి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడానికి మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన చెందొద్దని అన్నారు. అదేవిధంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని మండలంలో ఉన్న రైస్ మిల్లర్లకు అనుమతి ఇవ్వాలని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వలన అకాల వర్షాలు వస్తున్నాయని రైతులు ఇబ్బందులు పడకుండా మండలంలో ఉన్న రైస్ మిల్లర్లకు అనుమతి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే మండలంలో ఉన్న రైస్ మిల్లర్లకు అనుమతి ఇవ్వాలని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని మరియు జిల్లా కలెక్టర్కు ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు స్పందించి బ్రాయిలర్ రైస్ మిల్ కు అనుమతి నిలిపివేసి మండలంలో ఉన్న రైస్ మిల్లర్లకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె

అలంపూర్ : తెలంగాణ వ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని శుక్రవారం అలంపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని రకాల సేవలు అందిస్తూ, ఇతర శాఖల పనులను కూడా వస్తున్నామని, జాతీయ స్థాయిలో ఉత్తమ స్వచ్ఛత పంచాయతీ అవార్డులు అందుకోవడంలో దేశంలో పల్లెలకు ప్రత్యేక స్థానం తీసుకొచ్చామన్నారు. కార్యదర్శులకు కనీసం ఉద్యోగ, ఆరోగ్య భద్రత లేక వారి పేద జీవితాలు చితికి పోతున్నాయని, ముఖ్యమంత్రి మానస పుత్రిక పల్లె ప్రగతిని ఢిల్లీ వరకు నడిపించిన ఘనత రాష్ట్ర జూనియర్ పంచాయితీ కార్యదర్శిలకు దక్కిందన్నారు. ప్రభుత్వ స్పందించి రెగ్యులర్ చేయాలని, పనికి తగ్గ సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కల్పించాలని, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు భరత్ నాయుడు, కృష్ణమూర్తి, రాఘవేంద్ర, మద్దిలేటి, మహేష్ , నరేష్, అంజలి, సరిత, కవిత పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఊరుకొండ మండల పంచాయితీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఊరుకొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పంచాయతీ కార్యదర్శులను మూడు సంవత్సరాల వరకు రెగ్యులర్ చేస్తానని.. మళ్లీ 2022లో మరో సంవత్సరం పొడిగించి .. నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ హామీలు నెరవేర్చకపోవడంతో పంచాయతీ కార్యదర్శుల యూనియన్ పిలుపుమేరకు సమ్మె చేపట్టామని అన్నారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు నాలుగు సంవత్సరాల సర్వీస్ కలుపుతూ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. సమ్మెకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు పూర్తి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, హరికృష్ణ, సాకేత్, రాజు, అరుణ, దివ్య, సాయి రూప, వాణీ, రాంచందర్, వివేక్, శ్రీను, శ్రీరామ్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు



కల్వకుర్తి: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎల్లికట్టలో శుక్రవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు గ్రామంలో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ డిక్లరేషన్ వివరించారు. చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారం మోపి కార్పొరేట్ శక్తులను పెద్ద చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో 500 కే 100 గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కల్వకుర్తిని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుతాం

• మున్సిపల్ చైర్మన్ సత్యం

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మున్సిపాలిటీని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో పలు అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడి చెత్త పొడి చెత్త వేరువేరు డబ్బాలలో వేసి మీ ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ సిబ్బంది వాహనాలలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చైతన్య, కిషోర్‌రెడ్డి, అధికార పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తపాలా కార్యాలయం బ్రాంచ్ ప్రారంభం

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని వేడుకరావుపల్లి గ్రామంలో నూతన తంతితపాల బ్రాంచ్ కార్యాలయాన్ని శుక్రవారం జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ గన్నోజుల సునీతకృష్ణమాచారి సమక్షంలో వనపర్తి తపాల సూపర్డెంట్ దేవి రెడ్డి సిద్ధార్థ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలను తపాలా ద్వారా ప్రజలకు అందిస్తున్నామని, అలాగే పొదుపు పథకాల అమలు, ఉపాధికూలీల చెల్లింపు, బాలల సుకన్య, మహిళలకు మహిళ సమాన్ పథకం, తపాలా ద్వారా ప్రజలకు అందిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం ఆయనను గ్రామ జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీ గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఎంపీటీసీ మంగమ్మ, ఉపసర్పంచ్ శ్రీధర్‌రావు, తపాలా ఇన్స్పెక్టర్ విక్రమ్, మహమూద్ ఖాన్, బ్రాంచ్ పోస్టుమాస్టర్లు గోపాల్‌రావు, బాలాజీ, గ్రామ పెద్దలు శ్రీహరి రావు, అమ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

నవ తెలంగాణ- వెల్దండ

అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని మండల రైతు సమన్వయం సమితి భాస్కర్ రావు, బైరాపూర్ సర్పంచ్ దార్ల కుమార్, బైరాపూర్ రైతు సమన్వయం సమితి అధ్యక్షుడు జైపాల్‌నాయక్ అన్నారు. శుక్రవారం బైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్ల కుమార్, రైతు సమన్వయం సమితి అధ్యక్షుడు భాస్కర్‌రావు, జైపాల్ నాయక్ ఏవో మంజులతో కలిసి నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంటలు నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామని సీఎం కేసీఆర్ ప్రకటించారని అన్నారు. కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని అధైర్య పడవద్దు అని అన్నారు. ప్రభుత్వం నష్ట పరిహారం అందించేం దుకు వ్యవసాయ అధికారుల ద్వారా విచారణ చేసి తగు నివేదికను ఉన్నతాధికారలుకు అందజేయనున్నట్లు తెలిపారు.

క్లాస్మేట్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ -తాడూర్

ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని పీఎస్ మేడిపూర్ జెడ్పీ హెచ్ఎస్ మేడిపూర్ యూపీఎస్ అల్లాపూర్ పాఠశాలలలో 200 పుస్తకాలను పూరి నవ్యకిరణ్ సహకారంతో అందజేసినట్లు క్లాస్మేట్ క్లబ్ మండల అధ్యక్షురాలు పి జ్యోతివెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఏ కృష్ణారెడ్డి, క్లాస్మేట్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి వెంకటేష్, క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధి అల్లోజి, ప్రధానోపాధ్యాయులు బిచ్చారావు, శ్రీనివాస్‌రెడ్డి, సాయి, ఉపాధ్యాయులు, క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

నవతెలంగాణ -తాడూర్

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్ మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.1 లక్ష 50 వేల ఎల్‌వోసీ లెటర్‌ను ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడి శుక్రవారం బాధిత కుటుంబానికి అందజేశారు. మండలంలోని యాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేదు. ఆ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరు చేయించి రూ. లక్షా 50 వేల ఎల్‌వోసీ లెటర్‌ను మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- తాడూర్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని భలాన్‌పల్లిలో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాన్ని సంఘం అధ్యక్షుడు ఎండీ సమ్మద్‌పాష ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సుధాకర్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, సీఈవో యార ఆంజనేయులు, గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారి దీపక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో బెల్ట్ సర్టిఫికెట్ల అందజేత

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ గీతాంజలి కిడ్స్ స్కూల్ సమీపంలో కరాటే గ్రౌండ్లో విద్యార్థులకు శుక్రవారం కలర్ బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. కిక్స్, స్టాండ్స్, పంచెస్, వివిధ విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఎల్లో వన్, గ్రీన్, గ్రీన్‌వన్, బెల్ట్ సర్టిఫికెట్లను గెలుపొందారు. గెలు పొందిన విద్యార్థులకు జిల్లా తైక్వాండో ట్రెజరర్ మాస్టర్ స్వాతి విద్యార్థులకు బెల్ట్‌సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదతరులు పాల్గొన్నారు.

కళాకారుల సంఘం అధ్యక్షుడిగా నరసయ్య యాదవ్

అచ్చంపేట : మండల పరిధిలోని అంకిరునిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసయ్యను తాలూకా కళాకారుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్లమల్ల ప్రాంతంలోని కళాకారుల సంఘంలో అరుదైన గౌరవం దక్కినందుకు అచ్చంపేట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరసయ్య యాదవ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని కళా కారుల సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషిచేస్తానని కళాకారుల సమస్యలు ప్రభుత్వము పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పశువైద్యశిబిరం విజయవంతం

నవ తెలంగాణ -బిజినేపల్లి

మండలంలోని వసంతాపూర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ ఏర్పాటు చేసిన జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పశువైద్య శిబిరం విజయంతమైంది. ఇందులో భాగంగా గ్రామంలో ఉన్న పశువులను పరీక్షించి వాటికి టీకాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ అధికారి డా. జీవీ. రమేష్ మాట్లాడుతూ.. 98 శాతం మాంసాహారులు ఉన్న మన రాష్ట్రంలో మాంస విక్రయం అనేది చాలా ఎక్కువగా జరుగుతుందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల కాపరులకు గొర్రెలకు లోన్లు అందజేస్తుందన్నారు. గొర్ల కాపరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే రైతులకు పశువుల ఆరోగ్యం, జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అధ్యాపకులు అమీర్ భాషా, రేవతి, శ్రీలత, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దళారీ వ్యవస్థ నిర్మూలనకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

• ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

నవతెలంగాణ- కల్వకుర్తి



గ్రామాలలో ఉన్న దళారీ వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని మార్చాల, పంజుగుల, రఘుపతి పేట, తర్నికల్, తదితర గ్రామాలలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంతో రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని, తూకాలలో ఎలాంటి మోసాలకు పాల్పడే ఆస్కారం ఉండదన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని కోరారు. రైతులు పండించిన ప్రతి గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ శాంతకుమారి, వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్యం, మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలకు రూ. 26 వేలు చెల్లించాలి



తెలకపల్లిలో..



బిజినేపల్లిలో..

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్

నవతెలంగాణ -తెలకపల్లి

వీవోఏలకు కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిరవధిక సమ్మెలో భాగంగా వీవోఏల సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో ప్రతి దుకాణం తిరుగుతూ బిక్షాటన చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. గ్రామాల్లో 20ఏళ్ల నుంచి వీవోఏలుగా ఉంటూ మహిళలను చైతన్యవంతం చేస్తూ మహిళ గ్రూపులు చేసి పొదుపు చేయించి సకాలంలో వారిస్వయం అభివృద్ధికి రుణాలు ఇప్పించి కృషి చేసినటువంటి వీవోఏల సమస్యలు వర్ణనాతీతమన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా పదిగంటలు పెంచి తక్కువ వేతనం ఇస్తున్న అన్నిటికి ఓర్చి పనిచేస్తూ చాలీచాలని జీతాలతో కుటుంబాలు నెట్టు కొస్తున్నారన్నారు. వారి పిల్లల చదువులు ఎలా కొనసాగుతాయని కుటుంబాలు వీధిన పడి వారి పరిస్థితులు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. గత 12వరోజుల నుంచి తమ సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేపట్టడం జరిగిందని, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత తమ బ్రతుకులు మారుతాయని ఆశపడితే హీనంగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ వీవోఏల సమస్యలు పరిష్కరించి సెర్పు ఉద్యోగాలుగా గుర్తించి, ఉద్యోగభద్రత కల్పించాలని కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీవోఏలను సంఘటితంచేసి ప్రభుత్వం దిగొచ్చేవరకు నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాల లక్ష్మణ్, సీపీఎం మండల నాయకులు విజయ్‌గౌడ్, వీవోఏల మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధా, సభ్యులు జగదీష్ బాబు, మహేష్, నీలమ్మ, ఉమాదేవి, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం 12 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మెను గుర్తించకపోవడం జరిగిందని అయినా మొక్క బోని దీక్షతో సమ్మెను ఉధృతం చేస్తామని మండల సంఘం అధ్యక్షుడు గండు వెంకటయ్య, గోపాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వీవోఏలు చేస్తున్న సమ్మెను మంత్రికి కనువిప్పు కలిగేలా ఇంకా ఉధృతంచేస్తామని నిరవధిక సమ్మెను విరచేది లేదని వారు అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో గత 12 రోజులుగా తమ హక్కుల సాధనకై పోరాటం చేస్తున్న తెలంగాణ ఐకేపీ, వీవోఏ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెకు మాజీ మంత్రి వర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్ శుక్రవారం మద్దతుగా నిలిచి తమ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సర్పంచ్‌లు ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, పగిడాల చిన్నయ్య, వి సత్యం, ఎంపీటీసీ రవికుమార్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, వీవోఎలసంఘం అధ్యక్షుడు గండు వెంకటయ్య సావిత్రమ్మ నవనీత, సురేఖ, నజియా, గోపాల్, కు రుమయ్య సావిత్రమ్మ నవనీత, సురేఖ, నజియా, గోపాల్, కురుమయ్య పాల్గొన్నారు.

వంగూరు: గత 12 రోజుల నుంచి వీవోల సమస్యలపై పరిష్కరించాలంటూ సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపో వడంలో విడ్డూరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వీవోల అధ్యక్షుడు మాట్లాడుతూ శుక్రవారం వీవోలందరూ కలిసి బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి వీవోలను గుర్తించి కనీస వేతనం రూ. 26 వేలు, అర్హులైన వారికి సీసీలుగా గుర్తించి ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. వీవోలతో వెట్టిచాకిరి చేయించడం తగదన్నారు. వీవోలపై కేసీఆర్ ప్రభుత్వం చిన్న చూపు చూడటం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, లక్ష్మమ్మ, రవికిరణ్, బాలస్వామి, భాస్కర్, సైదులు, చిన్నమ్మ, రాధ, విజయ, సువర్ణ, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండలంలో వీవోఏలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె 12వ రోజుకు చేరింది. శుక్రవారం మండలంలోని వీవోఏలు బిక్షాటన ద్వారా తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు బోనాసి శుభకర మాట్లాడుతూ.. ఆడిట్‌ల పేరుతో వీవోఏల పొట్ట కొడుతున్నారన్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా స మ్మెను ఉధృతం చేస్తామని తెలియజేశారు. మండల అధ్యక్షురాలు అనిత, మహమ్మదాబేగం, శశిరేఖ, రాధా, రామకృష్ణ, మునిస్వామి, అన్నారం, ఎల్ల స్వామి, రాజు, రాజేశ్వరి, సునీత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మహదేవుని పేటను సందర్శించిన మనఊరు -మన చరిత్ర బృందం



బిజినేపల్లి: నాగర్ కర్నూలు జిల్లా మనఊరు- మన చరిత్ర ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో చరిత్ర బృందం మండలంలోని మహదేవుని పేట గ్రామాన్ని సందర్శించారు. గ్రామ సర్పంచ్, పెద్దలను కలిసి గ్రామ చరి త్రను తెలుసుకున్నారు. ఈ గ్రామానికి మొదట తురకపల్లి అని పేరు ఉన్నదని గవ్వయ్య అనే మఠాధిపతి ఊరు వెలుపల ఒక బావిని తవ్వించగా అందులో శ్వేత లింగం బయటపడి, ఆ లింగం పేరుతో ఆ గ్రామ నామాన్ని మహదేవుని పేటగా మార్చారని అన్నారు. ఈ గ్రామంలోని అన్ని కులాల వారు ఇతర గ్రామాల నుంచి వలస వచ్చినవారే అని అక్కడి ప్రజలు తెలియజేశారు. ఈ బృందం గంగారం గ్రామాన్ని సందర్శించారు. గంగతో కూడిన బావులు ఎక్కువగా ఉండటం వల్ల గంగవరం అని పేరు వచ్చిందని, గోన గన్నయ్య రెడ్డి వర్ధమానపురాన్ని పాలించు కాలంలో గంగడు అనే దొంగ ఉండడంతో అతడి పేరు మీద గంగవరం అని పేరు వచ్చిందని గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ గ్రామానికి వెలుపల గత్తరాసి గుట్ట, క్షేత బండ అనే గుట్టలు ఉన్నాయన్నారు. ఈ గుట్టల నుంచే రాళ్లను తీసుకువెళ్లి నందివడ్డేమాన్‌లో ఉన్న ఆలయాలను కట్టారని గ్రామ ప్రజలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, మనోజ్, పాండు మరియు గ్రామ పెద్దలు రాజేందర్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ పరీక్షలకు బస్సులు ఏర్పాటు

తెలకపల్లి : ఈ నెల 30న నిర్వహించే కానిస్టేబుల్ పరీక్ష కోసం అచ్చంపేట ఆర్టీసీ డిపో నుంచి 5 బస్సులను తెలకపల్లి మీదుగా మహబూబ్‌నగర్ వరకు ఏర్పాటు చేసినట్లు తెలకపల్లి బస్టాండ్ కంట్రోలర్ వెంకటేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 4:00 గంటలకు, 4:30 గంటలకు, 5:00 గంటలకు,5:30 గంటలకు 6:00 గంటలకు, 6 గంటల 30 నిమిషాలకు ఈ బస్సులు ఏర్పాటు చేసి నట్లు వారు తెలిపారు కానిస్టేబుల్ పరీక్ష రాసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

తెలంగాణ భరోసా సభకు తరలిరండి

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని కొల్లాపూర్ నియోజకవర్గ బీఎస్పీ ఇంచార్జి మునిస్వామి, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఖాజా మండల అధ్యక్షులు విష్ణు పిలుపు ఇచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సభ వాల్ పోస్టులను ఆవిష్కరించారు. వచ్చేనెల 7న హైదరాబాద్‌లోని సరూర్ నగర్ గ్రౌండ్‌లో జరిగే తెలంగాణ బరోసా మహాసభకు జాతీయ అధ్యక్షురాలు మాయావతి హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

తెలకపల్లి : మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో శుక్రవారం బీఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ భరోసా సభ గోడ పత్రికను విడుదల చేసినట్లు బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జి మోహన్ రెడ్డి తెలిపారు. మే 7న బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి హైదరాబాద్‌కి వస్తున్న సందర్భంగా మే 7న జరిగే తెలంగాణ భరోసా సభకి ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ ర్యక్రమంలో తెలకపల్లి మండల అధ్యక్షుడు ఆర్ కే శివశంకర్, ప్రధాన కార్యదర్శి బాలనాగయ్య, మొగులాల్, భీమ్నాక్ మల్లేష్, బాలయ్య, సుల్తాన్, వెంకటేష్,కాసిం, శివకుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దర్గాను సందర్శించిన బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జి

నవతెలంగాణ- కందనూలు

బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ ఆధ్వర్యంలో పెద్దము ద్దునూర్‌లో నూతన దర్గాను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పెద్దముద్దునూర్‌లో సర్పంచ్ ఎన్నికలప్పుడు ముస్లిం కమ్యూనిటీ సోదరు లకు దర్గాకోసం 2గుంటల పొలం రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. సర్పంచ్ గెలిచాక ఈరోజు రేపు అంటూ నేటి వరకు సాగదిస్తూ వస్తున్నారు. దీంతో గ్రామ మైనార్టీ సంఘం అధ్యక్షుడు హామీ ఇచ్చిన స్థలంలో గ్రామ పెద్దల సమక్షంలో దర్గాను నిర్మించారని తెలిపారు. అయితే ఇది సహించని కొంత మంది ఆ స్థలం మీది కాదని, రాద్ధాంతం చేస్తున్నారు. ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో కొత్తపల్లి కుమార్ గ్రామాన్ని సందర్శించినట్లు చెప్పారు. దేవుడికోసం ఇచ్చిన స్థలంపై రాజకీయాలు చేయడం తగదని అన్నారు. గ్రామంలో ఎలాంటి గొడవలు లేకుండా, ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని గ్రామ పెద్దలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజు, అచ్చంపేట్ అసెంబ్లీ అధ్యక్షుడు మొత్యారి నాగార్జున, మండల అధ్యక్షుడు కల్యాణ్, గ్రామ మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఎండీఖాజా మైనోద్దీన్, మైనారిటీ సంఘం నాయకులు కరీం, సలీం, యాసీన్‌పాషా, బీఎస్పీ నాయకులు అయోధ్య శ్రీకాంత్, చెన్నస్వామి, మల్లయ్య కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలి

• టీపీఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్

నవతెలంగాణ - తెలకపల్లి

గ్రామీణ ప్రాంతంలో పని చేస్తున్న జేపీఎస్, ఓటీఎస్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని టీపీఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ అన్నారు. తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ (టీపీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని సమ్మె దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని, జీవో విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవ త్సరాల ప్రొటేషన్ కాలాన్ని సర్వీస్‌గా పరిగణించాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్‌గా గుర్తించి సర్వీసు ప్రొటీషన్‌గా పరిగణించి వారిని రెగ్యులర్ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ని నిర్ధారించి ప్రకటించా లన్నారు. అర్హులైన సీనియర్‌పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు ఇవ్వాలని, 317జీవో వల్ల నష్టపోయిన కార్యదర్శులకు న్యాయం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధగ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన జూనియర్, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు శుక్రవారం మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, న్యాయమైన చట్టపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో వీవోఏలు గత 12రోజులుగా నిరవధిక సమ్మెను చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మె చేస్తున్న ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సమ్మె చేస్తున్న ఉద్యోగులకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కా ర్యక్ర మంలో ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, సర్పంచులు చిన్నయ్య, సత్యం, ఎంపీటీసీ రవి కుమార్, వెంకటరెడ్డి, కార్యదర్శుల సంఘం గౌరవ అధ్యక్షుడు బాలకృష్ణ, జనరల్ సెక్రటరీ రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ రవి, శిరీష, ప్రసన్న, కర్ణ, మల్లికార్జున్, నాగ శేషు, వీవోఏల అధ్యక్షుడు గండు వెంకటయ్య పాల్గొన్నారు.



తెలకపల్లిలో..

అచ్చంపేట: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్సోర్సింగ్ లో తీసుకున్న పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేశారు. శుక్రవారం నిరసనలో భాగంగా ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు ప్రదీ ప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భీముడు మాట్లాడారు.. పంచా యతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో పంచాయతీ కార్యదర్శులకు న్యాయం జరిగేంత వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు రా జేశ్వరి, విమల, జ్యోష్ణ, భువనేశ్వరి, మహేష్, సాయిరాం, రమేష్, పజిల్ తదితరులున్నారు.

వెల్దండ: జూనియర్ పంచాయితీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని , సమస్యల పరిష్కారానికై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయితి కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు ఫయాజ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించే వరకు మా పోరాటం కొనసాగుతుందని అన్నారు. ప్రొఫెషనరీ కాలముసిన ప్రతి కార్యదర్శిని రెగ్యూలరైజ్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మురారి, నందకిషోర్పీ, అల్తాఫ్, రవీందర్, మహేష్, విష్ణు, మంజుల, స్వప్న, తిరుపతమ్మ, అంజమ్మ మహేశ్వరి, అన్నపూర్ణ, రాధిక, హరితరాణి తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీని పకడ్బందీగా అమలు చేయాలి

• పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. రమేష్



నవతెలంగాణ- కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత గొర్రెల పంపిణీని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు పశు వైద్య డాక్టర్లు, ఎం పీడీవోలు, పంచాయతీ సెక్రెటరీలు సమన్వయంతో పనిచేయాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. రమేష్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీ సన్నాహక సమావేశాన్ని ఎంపీడీవోలు, పశు వైద్య డాక్టర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో గొల్ల కురుమ, యాదవుల కోసం సబ్సిడీ ద్వారా గొర్రెలను అందించేందుకు ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీని చేపట్టిందన్నారు.రెండో విడతలో అర్హులైన 19762మంది లబ్ధిదారులను గుర్తించారు. సోసాయిటిలో పేర్లు నమోదు చేసుకొని ఇప్పటికే మరణించినట్లైతే లేదా ఇతర కారణాలతో లబ్ధిదారుడి పేరు మార్చాల్సి వచ్చినప్పుడు అందుకు సంబంధించిన నామిని వివరాలు, మరణ ధృవీకరణ పత్రం, ఆధార్ తదితర వివరాలను పంచాయతీ సెక్రెటరీలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల వారీగా తీసుకొని లబ్ధిదారులకు అవగాహన ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇప్పటికే గుర్తించిన లబ్ధిదారులకు ఒక గుర్తింపు కార్డును ఇవ్వడం జరిగిందన్నారు. లబ్ధిదారులు పశు వైద్య అధికారిని సంప్రదించి తమ వాటా ధనం రూ. 43,750 కట్టేవిధంగా చూడాలన్నారు. గొర్రెలను లబ్ధిదారుడు తనకు ఇష్టం వచ్చిన గొర్రెలను ఎంపిక చేసుకోవచ్చన్నారు.ఈ సమావేశంలో డీఆర్డీవో నర్సింగ్‌రావు, డీపీవో కృష్ణ, జెడ్పీసీఈవో భాగ్యలక్ష్మి, ఎంపీడీవోలు, పశు వైద్య డాక్టర్లు తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్లిన న్యాయమూర్తికి వీడ్కోలు

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తూ ఇటీవల బదిలీ అయిన కుమారస్వామిని బార్ అసోసియేషన్ అధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. పూలమాలలు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సహకారంతోనే కేసుల పరిష్కారం సాధ్యమవుతుందన్నారు. న్యాయవాదుల సహకారంతో తాను వచ్చిన అనతి కాలంలోనే ఎన్నో కేసులకు పరిష్కారం లభించిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, సి కృష్ణయ్య, లక్ష్మీనారాయణ, వెంకట్ గౌడ్, రాంగోపాల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- తాడూర్

బహుజన నాయకుడు గడ్డం విజయ్ తండ్రి నిరంజన్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యారా రమేష్ బాధిత కుటుంబానికి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆర్థిక సాయంగా రూ. 5 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వస్పుర్ శేఖర్, గడ్డం మశన్న, మహేష్, గడ్డం బంగారయ్య, చింతసత్తి రాజు, చింత కురుమూర్తి, వార్డుమెంబర్ శంకర్, బాలస్వామి, శేఖర్ ఉన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

తాడూరు : మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ అధ్యక్షులు వస్పురి శేఖర్ బీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల అధ్యక్షుడు యార రమేష్, అనుపటి శ్రీనివాసులు, గడ్డం మాశన్న, మంచాల పర్వతాలు, గౌరీ కుమార్, మహేందర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అమలవుతున్న వేళ భారతదేశంలోనే మెరుగైన సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యారా ప్రసాద్, శంకర్, జటమోని శ్రీను, జాజాల ఆంజనేయులు, చింత సత్తి, రాజు, పరశు రాములు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు

స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిగా పాండు

కందనూలు: జిల్లా పాఠశాల క్రీడల నిర్వహణ కార్యదర్శిగా వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం. పాండు నియామకమైయ్యారు. రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుల ఆదేశాలమేరకు, కలెక్టర్ ఆమోదంతో జిల్లాలోని సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడైన ఎం. పాండు కు జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శిగా నియామక పత్రాన్ని డీఈవో గోవిందరాజులు అందజేశారు. గ్రామీణ స్థాయిలో ప్రతిభ ఉన్న నిరుపేద క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించి, పాఠశాల స్థాయి క్రీడలను బలోపేతం చేయాల్సిన బాధ్యత జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శికి ఉంటుందని డీఈవో తెలిపారు. ఇన్‌చార్జి ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎరుకలి లచ్చమ్మ మృతి తీరని లోటు

పెద్దకొత్తపల్లి : ఎరుకలి లచ్చమ్మ మృతి చంద్రకల్ గ్రామానికి తీరని లోటు అని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఫోరం అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు అన్నారు. ఆస్పత్రులు లేనప్పుడు పురుగు బూసి కరిచినవాళ్లకు ఎంతో మందిని బతికించిందని, ప్రాణదాత మృతి విన్న వెంటనే మనస్థాపం చెంది గ్రామానికి వెళ్లానని అన్నారు. లచ్చమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఆయన తెలిపా రు. బాధిత కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు దళిత సమైక్య జిల్లా అధ్యక్షుడు ఎదిరెపల్లి కాశన్న, గ్రామ పెద్దలు పదిరరామేశ్వర్ రెడ్డి, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి పై పర్యవేక్షణ కరువు

• గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్



అచ్చంపేట : నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని ఏ గ్రామంలో, ఏ తండాలో..., ఏ చెంచు పెంటలో.. ఏ ఆపద జరిగిన అందరికీ గుర్తుకొచ్చేది పట్టణంలోని పెద్ద ఆస్పత్రి కానీ ఆస్పత్రిలో వైద్య సేవలు అందక రోజువారీగా గర్భిణులు, నవజాత శిశువులు మృతి చెందుతున్నారని ప్రభుత్వ ఆసుపత్రిపై పర్యవేక్షణ పూర్తిగా కరువైందని, వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో చెంచులు, దళితులు, గిరిజనులు అధికంగా నివాసం ఉంటున్నారని అన్నారు. ఆర్థికంగా పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారు. అనారోగ్యం బారిన పడినప్పుడు ఆస్పత్రికి వస్తే వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వంద పడకల ఆస్పత్రి 24 గంటలు వైద్యం అందిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న అధికార పార్టీ నేతలు వరుసగా జరుగుతున్న సంఘటనపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఆస్పత్రికి సరిపోను వైద్యులను అందుబాటులో ఉంచాలని రోగులకు కనీస సౌకర్యాలు వసతులు కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర కమిషనర్ నల్లమలలోని ప్రభుత్వాస్పత్రిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిం చాలని డిమాండ్ చేశారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

కల్వకుర్తి: అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ హెచ్ 82 యూనియన్ సబ్ డివిజన్ అధ్యక్షులు పరంజ్యోతి, ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి ఆర్టిజన్ కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షులు సాయిలును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజ సమని వారు పేర్కొన్నారు. చర్చలు జరపకుండా సమస్య పరిష్కరించకుండా పోలీసులతో సమ్మెను అడ్డుకో వాలని చూడడం సరైంది కాదన్నారు.

గ్రాట్యుటీ చెల్లించాలని సీడీపీఓకు వినతి

ధరూర్ : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. గ్రాట్యుటీ చెల్లించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు శుక్రవారం సీడీపీఓ సుజాతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ,మినీ వర్కర్లకు ఐదు సంవత్సరాలు పూర్తయిన వారికి గ్రాట్యుటీ చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు.కోర్టు తీర్పు ఇచ్చి సంవత్సరం అవుతున్న తెలంగాణ రాష్ట్రంలో కోర్టు తీర్పు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు, చట్టబద్ధమైన సౌక ర్యాలు కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సుశీల మణిమాలతీ, అరనుజ్యోతి, లక్ష్మి , సలోమి ,నాగమణి , సీతమ, ఈశ్వర్ , సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ నరసింహ పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు : కలెక్టర్



నర్వ : రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల రైతుల సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించారు. ఏమైనా సమస్యలు ఉంటే మీ సేవలలో నమోదు చేసుకొని అధికా రులకు సమర్పించాలన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు అందు బాటులో ఎల్లప్పుడూ ఉంటారన్నారు.ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తాహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎమ్మార్వై అమరేందర్, ఏ ఆర్ ఐ కృష్ణారెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆడపిల్లల సాధికారతకు'వాయిస్ ఫర్ గర్ల్స్'

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



ధరూర్ : ఆడపిల్లలు సాధికారతతో కూడిన జీవితాన్ని గడపగలరని నిర్ధారించుకోవడానికి వాయిస్ ఫర్ గర్ల్స్ బహుళ కార్యక్రమాలను నిర్వహిస్తుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో పల్లవి వా యిస్ ఫర్ గర్ల్స్ ప్రాజెక్ట్ మేనేజర్‌తో మాట్లాడుతూ జూన్ 25 నుంచి జూలై 14 వరకు గద్వాల్ కస్తూర్బా గాంధీ బాలకల విద్యాలయం,8, 9, 10 వ తరగతులకు సంబంధిచి 1000 మంది విద్యార్థులకు బహిష్టు ఆరోగ్య పరిశుభ్రత, భద్ర త, హక్కులు, వారి జీవితాలపై అవగాహన, కార్యాచరణ ఆధారిత శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 6 నుంచి 13 వరకుఎం.ఎ.ఎల్.డీ డిగ్రీ కళాశాలకు చెందిన 100 మంది డిగ్రీ కళాశాలవిద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొంటారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఉద్యోగం , భద్రత, నైపుణ్యాలు, జ్ఞానాన్ని పొందడంలో సహాయపడటం ద్వారా వారి భవిష్యత్ కోసం సన్నద్ధం చేస్తుందని అన్నారు. వాయిస్ ఫర్ గర్ల్స్ అనేది లాభాపేక్ష లేనిదని, ఇది భార తదేశంలోని అట్టడుగున ఉన్న కౌమారదశలో ఉన్న బాలి కలకు కార్యాచరణ-ఆధారిత శిబిరాల ద్వారా క్లిష్టమైన జ్ఞా నం, జీవిత నైపుణ్యాలు కమ్యూనికేషన్ నైపుణ్యాలను అంది ంచడం, సున్నితమైన తరాన్ని పెంచడానికి కౌమారదశలో ఉ న్న అబ్బాయిలతో కూడా వాయి స్ ఫర్ గర్ల్స్ పని చేస్తు ందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అబ్బాయిలు లింగ సమానత్వాన్ని అర్థం చేసుకోవడానికి సహాయ పడుతుందన్నారు. కౌమారదశలో బాలికలకు ఈ ప్రోగ్రాంపై అవగాహనా కల్పించేందుకు కమ్యూనిటీ మొబిలైజర్‌లు,ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌కు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

నాసిరకం విత్తనాల.. సరఫరా చేసే వారిపై చర్యలు

- జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీంలు
- సరి హద్దుల్లో తనిఖీ చెక్‌పోస్టుల ఏర్పాటు
- సీడ్స్, పర్టిలైజర్ షాప్‌లు, గోదాంలలో తనిఖీలు
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్‌నాయక్
- డీఎస్పీ ఎన్‌సీహెచ్ రంగస్వామి



మల్దకల్ : జిల్లాలో నాసిరకం విత్తనాల రవాణా , క్రయ ,విక్రయాల పై నిఘా ఉంచాలని, అనుమతి లేని నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ , డీఎస్పీ ఎస్. సీ హెచ్ రంగస్వామి సూచించారు. జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ కే. సృజన ఆదేశాల మేరకు.. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశపు హాల్‌లో వ్యవసాయ, పోలీస్ అధికారులతో సమావే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాసిరకం విత్తనాలు అమ్మే వారిపై నిఘా పెట్టడానికి జిల్లా స్థాయిలో ఇన్స్పెక్టర్, వ్యవసాయ ఏ. డీ.ఏ ఆధ్వర్యంలో , మండల స్థాయిలో ఎస్సై లు, మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీం లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ టీంలు మే 1 వ తేదీ నుంచి సీడ్స్ షాప్స్, మిల్లులు, పర్టిలైజర్ షాప్‌లలో తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో సరి హద్దుల్లో ఏడు చోట్ల ర్యాలంపాడు, పుల్లూరు, రాజోలి, బైరా పురం, ఇర్కిచెడు, నందిన్నె, బలిగెరాలో వాహనాల తనిఖీ చెక్ పోస్టులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సర్టిఫైడ్ డీలర్స్ మాత్రమే సీడ్స్ అమ్మేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ సీడ్స్‌ను గుర్తించడంలో ప్యాకెట్‌పై ఎక్స్పైర్ డేట్, బార్కోడ్, లాట్ నెం, మానిప్యాక్షరింగ్ తేదీలను గుర్తించడంపై తగు సూచనలు చేశారు. ఎస్ఆర్ఎంటీ, నవతా ట్రాన్స్పోర్ట్ వాహనాలపై నిఘా ఉంచాలని అన్నారు. కేసు నమోదు అయినప్పుడు పంచనామ రాసే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు.ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా చార్జిషీట్ వేయాలని, బస్తాలలో నాసిరకం సీడ్స్‌ను గుర్తించినప్పుడు వేరు వేరు బస్తాలకు వేరు వేరు శాంపిల్స్ ను సేకరించి ల్యాబ్‌కు పంపాలని సూచించారు. పోలీస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏ. డీ.ఏ లు సక్రియ నాయక్, వెంకట లక్ష్మి, సంగీత లక్ష్మి, శాంతి నగర్ సి ఐ శివ శంకర్ గారు, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, అన్ని మండలాల ఎం.ఏ.ఓ లు పాల్గొన్నారు.

మేడే ను ఘనంగా నిర్వహించుకోవాలి

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు గంజిపేట రాజు





మల్దకల్ : మేడే "ను ఘనంగా నిర్వహించుకోవాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు గంజిపేట రాజు అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఇఫ్టు జండా కట్టా వద్ద ఐఎఫ్‌టీయూ ఆధ్వ ర్యంలో 137వ మేడే వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కు లను హరించి వేస్తూ యూనియన్‌ల నిర్మాణం, వేతనాలు పెరుగుదల, సౌకర్యాలు ఏవీ కూడా అడిగే దిక్కులేకుండా కార్మిక చట్టాలను యాజ మాన్యాలకు అనుకూలంగా మారుస్తున్నారని అన్నారు. కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ఆస్తులఅమ్మకానికి వ్యతిరేకంగా కార్మిక పోరాట పతాకాన్ని ఎత్తి పడుతూ, వర్గ చైతన్యంతో మేడే ను జరపాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లాకోశాధికారి గణేశ్, వెంక టేష్, కుర్మన్న, మన్యం, బైన్ జమన్నా, సంజీవులు, ఆంజనే యులు, అనిల్, శేషికాంత్, కోళ్ళ వెంకటేష్, గ్యాంగ్, రాజు కుమార్ పాల్గొన్నారు.

ఊట్కూర్ : ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నపొర్ల, ఎడ వల్లి గ్రామాలలో మేడే పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు కనకరాయుడు, ఉదయ్ కుమార్ మాట్లాడుతూప్రపంచ కార్మికుల దినోత్సవమైన మేడేను ఘనంగా నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గువ్వల నాగరాజ్ , దం డు రాజు, భూతూర్ వెంకటప్ప , దొబ్బలి హనుమంతు, శీను , సంజప్ప, నర్సిములు, మహేష్ , రాజు , మల్లేష్ , సీతారాం, కృష్ణ పాల్గొన్నారు.

మంగంపేటలో 'కంటివెలుగు'

మల్దకల్ : మండలంలోని మంగంపేట గ్రామ పంచాయతీలో రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని కే జయమ్మ , ఎంపీడీవో జీ కృష్ణయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రణీత, ఏఎస్ఎంలు, ఆశా, అంగన్వాడీ వర్కర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో రెండురోజుల పాటు శిబిరం ఉంటుందని,గ్రామ ప్రజలందరూ పాల్గొని శిబిరాన్ని విజయ వంతం చేయాలని కోరారు. మండల పంచాయతీ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఫ్రైడే వాటరింగ్ డే సందర్భంగా గ్రామపంచాయతీలో రోడ్ సైడ్ ఉన్న చెట్లకు నీరు పట్టారు.

నూతన కమిటీ ఎన్నిక

అలంపూర్ : పట్టణంలోని టీఆర్ఎస్ ఫంక్షన్ హాలులో సమసమాజ సేవా ట్రస్ట్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమ సమాజ సేవ ట్రస్టు చైర్మన్‌గా డీఎం అబ్దుల్‌హక్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ట్రస్టు చైర్మన్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి సమ సమాజ సేవ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యదర్శిగా కే. నాగరాజు, కోశాధికారిగా ఏమెలమ్మ, డైరెక్టర్లుగా వెంకట్రామయ్య శెట్టి, నందు, డీ. రమేష్, వీ మద్దిలేటి, ఆర్ జాన్సన్, ఎస్. నాగరాజు, ఆశన్న, రాజులను ఎన్నుకున్నారు.



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : ఎస్పీ



మరికల్ : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.శుక్రవారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఎస్పీ నేషనల్ హైవే 167 మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాల్ కోట చౌరస్తా నుంచి జక్లేర్ చౌరస్తా వరకు మొత్తం 25 కిలో మీటర్ల వరకు రోడ్డు ప్రమాదాలు జరిగే యాక్సిడెంట్స్ ప్రోన్ ఏరియాస్‌ను 09 గుర్తి ంచి పరిశీలించారు. మరికల్ పరిధిలో తిలేరు గెట్, మరికల్ చౌరస్తా, ఆత్మకూరు రోడ్డు, పసుపుల గేట్, ఎన్మనొన్ పల్లి టర్నింగ్, గుడిగండ్ల మలుపు దగ్గర ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సీఐ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. నేషనల్ హైవే పై గ్రామాల నుండి ప్రధాన రహదారిపైకి వచ్చే ప్రతి రోడ్డు మార్గాన స్పీడ్ బ్రేకర్లు వేయించాలని, వాటికి వైట్ పెయింట్ తో కలర్ వేయించాలని ఎస్పీ సూచించారు. నేషనల్ హైవే పై రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రధాన చౌరస్తాల్లో బ్యారికేట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.స్పీడ్ నియంత్రణకు స్పీడ్ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని, రేడియం స్టిక్కర్స్ చేయించాలని సూచించారు.మలుపుల వద్దరేడియం, స్టిక్కర్స్‌తో బోర్డ్స్ వేయిం చాలన్నారు. రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిచి ఉండడంతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున హైవే పెట్రోల్ వాహనాలు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, రోడ్డుపై ఎలాంటి వాహనాలు నిలుపకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్పీ పేర్కొ న్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రజలు నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సైన్ బోర్డ్స్ ను గమనిస్తూ వెళ్లాలని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవింగ్ చేసేవారు విధిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. రహదారి పైకి వెళ్లే సమయంలో, రోడ్డు క్రాస్ చేసే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.చిన్న పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు.డ్రైవింగ్ చేసి సమయంలో వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ కలిగి ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్ లో వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ఎస్పీ వెంబడి సీఐ శ్రీకాంత్ రెడ్డి, మరికల్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉట్కూర్ పోలీస్‌స్టేషన్ తనిఖీ



ఊట్కూర్ : నూతన సాంకేతికపై అవగాహన కలిగి ఉండాలని, రౌడీలు, సస్పెక్ట్స్ పై నిఘా ఏర్పాటు చేయాల నారాయణపేట డీఎస్పీ కే సత్యనారాయణ సూచించారు. శుక్రవారం ఉట్కూరు పోలీస్ స్టేషన్ ను. డీఎస్పీ వార్షిక తనిఖీల్లో బాగంగా తనిఖీ నిర్వహించి పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ సిబ్బంది పరేడ్‌ను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణ, సమయపాలన పాటించా లన్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. వారానికి ఒకసారి శ్రమదాన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. బాధితులు ఏ సమయంలోనైనా పోలీస్ స్టేషన్కు వస్తే అందరికీ సమాన న్యాయం అందేలా చూడాలని పేర్కొన్నారు. ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని సూచించారు. ఒకవేళ ఫిర్యాదు పెండింగ్ లో ఉంటే ఫిర్యాదుకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు బాధితులకు తెలుపుతూ ఉండాలన్నారు. ప్రజలకు పూర్తి భద్రత, భరోసా కల్పించాలని సూచించారు. ప్రతిరోజు వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు చేయాలన్నారు. అక్రమ వ్యాపారాలు చేసే వారు, రౌడీలు, సస్పెక్ట్స్ వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసి రోజూ తనిఖీలు నిర్వహించాన్నారు. వర్టికల్స్ నిర్వహణ, హెచ్ ఆర్ ఎం ఎస్ ఆన్ లైన్ వినియోగించు విధానం, టీఎస్ సీ ఓ పీఎస్ ఆన్లైన్లో కేసుల వివరాలు నమోదు విధానం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ను వచ్చే ప్రతి పిటిషన్‌ను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు, బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. ప్రతిరోజు జీడీ ఎంట్రీ, సిబ్బందికి రోల్ కాల్స్ నిర్వహించాలని పేర్కొన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. రాబోయే ఎలక్షన్స్ పై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు సీసీ కెమెరాల పై అవగాహన కల్పించి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలన్నారు. సెల్ ఫోన్లు పోయిన, దొంగతనానికి గురైనప్పుడు సీఈ ఐ ఆర్ నూతన అప్లికేషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ సీతయ్య ఎస్సైలు రాములు, రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి : ఏఐపీకేఎంఎస్



ఊట్కూర్ :ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీం , జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీం , జిల్లా సహాయ కార్యదర్శి, పిరికిరాములు ఉపాధి పనులు చేస్తున్న ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని బిజ్వార్ నుంచి కొత్తపల్లి గ్రామానికి మట్టి రోడ్డుకు ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు మూడు వారాల నుంచి వేతనాలు చెల్లించక పోవ డం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురిం చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలంలో మట్టి తవ్వకం గట్టిగా రావడం వల్ల చేసిన 50శాతం పనికి అదనపు కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. బిజ్వార్ నుంచి కొత్తపల్లి రోడ్డుకు రోజు వందమందికి పైగా కూలీలు మట్టి తవ్వకం పనులు చేశారని పేర్కొన్నారు. కూలీలకు కూలి గిట్టుబాటు కావటం లేదని రోజు కూలి రూ. 600లు పెంచాలని డిమాండ్ చేశారు. కొంతమంది కూలీలకు గత సంవత్సరం పనిచేసిన కూలి డబ్బులు ఇప్పటి వరకూ చెల్లించకపోవడం దారుణమన్నారు. కూలీలకు జీవన భద్రతకై ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కోసం ప్రీమియంచెల్లించి లేబర్ కార్డులు ఇవ్వాలన్నారు. 57 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి పదివేల పెన్షన్ అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం కూలీలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తోక పరిషరం, పిరికి ఆంజనేయులు, రఘు, కేశవులు పద్మమ్మ,సత్యమ్మ , హనుమమ్మ , అంజిలమ్మ , బోయ రాములు , కూలీలు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందించాలి

- పీవైఎల్ , పీఓడబ్ల్యూ నాయకులు



ఊట్కూర్ : రేషన్ షాపులు ద్వారా ప్రజలకు 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు, పీ ఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు జీ. సావిత్రమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం పీవై ఎల్, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో తాహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో నిత్యావసర ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయన్నారు. గత ప్రభు త్వాలు తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు అందించడంతో ప్రజలకు కొంత వరకు సర్దుబాటయ్యిందని పేర్కొన్నారు.12 రకాల నిత్యావసర సరుకులు నూనె, కందిపప్పు, ఉప్పు, కారం, పసుపు, చింతపండు, పల్లీలు, పంచదార, టీ పొడి, గోధుమలు చౌకధర దుకాణాల నుంచి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే 5 కే జీల బియ్యంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా 5 కేజీలు ఇవ్వాలన్నారు. అ ర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. పేదలకు సంబ ంధించి కొన్ని వేల రేషన్ కార్డులు రద్దు చేశారని, వాటిని పునరు ద్ధరణ చేయా లన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు వినియో గించని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వంటగ్యాస్‌ను సగం సబ్సిడీతో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పీ వై ఎల్, పీ ఓ డబ్ల్యూ నాయకులు బాలకృష్ణ గౌడ్, శివ , పద్మ , గాయత్రిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేడు కళ్యాణలక్ష్మీ చెక్కుల అందజేత



గట్టు : మండల కేంద్రంలో శనివారం ఉదయం 10:00 గంటలకు గట్టు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు కళ్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేస్తున్నట్లు ఎంపీపీ విజయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో, రైతు బంధు, ఆలయ కమిటీ డైరెక్టర్స్,బీఆర్ఎస్ అధ్యక్షులు, కార్యవర్గ స భ్యులు,యూత్ అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు, కో ఆప్షన్ మెంబర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె

గట్టు : నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం వీవోఏలు బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు వీవోఏలకు సంఘీభావం తెలిపారు. వీఓఏల డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలి



గట్టు : తమను రెగ్యూలరైజ్ చేయాలని కోరుతూ జూనియర్ పంచా యతీ కార్యదర్శులు శుక్రవారం ఎంపీ డీఓ కార్యాలయం ఎదుట నిర వధిక సమ్మె నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నాలుగు సంవత్సరాలు పూర్తయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలన్నారు. రెగ్యూలరైజ్ చేసేవరకూ సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గట్టు మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిన్నారులకు సర్టిఫికేట్ల అందజేత



గట్టు : సీడీపీఓ కమలా దేవి ఆదేశాల మేరకూ.. మండల కేంద్రంలోని 1,2,34,5 మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ప్రీ స్కూల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి హాజరై మాట్లాడుతూ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పూర్వ బాల్యారంబ దశ విద్యా కార్యక్రమాలను కొత్త విద్య విధానం ప్రకారం కొత్త ప్రీ స్కూల్ కర్కులంతో అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమాల ద్వారా మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత అంగన్వాడీ కేంద్రాలప్రాముఖ్యత పిల్లల జీవితంలో మొదటి ఆరు సంవ త్సరాలు కీలకమైనవని అన్నారు. బిడ్డ ఆడుకోవడానికి ఇతరులు, పరిసరాలతో సత్సంబంధాలు కలిగి ఉంటారని, శారీరక ,సాంఘిక ఉద్వేగ, భాష ,మేదో వికాసం సృజనాత్మకత, మొదలైన వాటికి గట్టి పునాది ఏర్పడుతుందని తల్లులకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలతో అలవాట్లు ,సంభాషణ ,కథ, పాట, ఆటలు ,అంకెల పరిచయం ,అక్షర పరిచయం, పిల్లలతో చేయించి తల్లిదండ్రులకు ప్రత్యక్షంగా చూపించారు. ఈసీసీ కార్యక్రమాల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధి అంచనా వేయుటకు ప్రత్యేకమైన మూ ల్యాంకన పద్ధతులు పాటిస్తూ పిల్లలు సామర్థ్యాలను గుర్తించి వారికి అభివృద్ధి పుస్తకంలో స్టార్లను అందజేశారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసులో నేర్చుకున్న విద్యా నైపుణ్యాలు ప్రాథమిక విద్యకు పునాథి అని తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం పిల్లలకు ప్రీ స్కూల్ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వెంకట్రావమ్మ, రాజేశ్వరి, సుజాత,ఉమా,సరస్వతి, సభ్యులు పావని , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దిమ్మెను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



అలంపూర్ : కుల వివ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం జెండా దిమ్మెను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు శుక్రవారం ఒక ప్రకట నలో డిమాండ్ చే శారు. అలంపూర్ పట్టణంలో గాంధీచౌక్‌లో ఉన్న కేవీపీ ఎస్ సంఘం జెండాను తొల గించుటను వ్యతిరే కించారు.సంఘం నాయకులకు ముందస్తు నోటీసు ఇవ్వకు ండా సమా చారం చెప్పకుండా బలవం తంగా జేసీబీతో దిమ్మె కూల్చి జెండాను నేలపై వేశారని ఆరోపించారు. ఇందుకు కారణమైన మున్సిపల్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూల్చిన ప్రదేశంలోనే జెండాను ఏర్పాటు చేయాలని, లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తా మని హెచ్చరించారు. జెండా ఆవిష్కరణ కోసం గతంలో గ్రామపంచాయతీ నుంచి తీర్మానం తీసుకొని జెండా ఏర్పాటు చేశామని, మున్సిపల్ అధికారులు పార్టీలు, సంఘాల నాయకులతో కమిషనర్ సమావేశం ఏర్పాటు చేసి అందరి సహకారంతో జెండాలు తొలగించి ఉంటే బాగుండేదని, నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నోటీసులు ఇవ్వకుండా తనకు ఇష్టం వచ్చి నట్లు జేసీబీతో కూల్చి మున్సిపల్ కార్యాలయానికి తాహసీల్దార్ కార్యాల యానికి జెండాలను తరలించడం సరికాదని అన్నారు. పార్టీల, సంఘాల నాయకులతో చర్చించకుండా జెండాలను అక్కడి నుంచి తొలగించడం సరికా దని అన్నారు. పార్టీలకు సంఘాలకు సంబంధించిన జెండాలను ఏర్పాటు చేసుకోవడానికి మున్సిపల్ అధికారులు స్థలం కేటాయించే విధంగా తీర్మానం చేయాలని కోరారు. లేనియెడల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, సీఐటీయూ మండల కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.